# పువ్వు తల్లో పెట్టు



శ్రీలక్ష్మి ఉంగుటూరి

మా తమ్ముడి పెళ్ళి. పెళ్ళికూతురు మా మామయ్య కూతురే అవడంతో ఎక్కడ చూసినా ఒకటే సందడి.

వరసైన వాళ్ళని యేడిపించటం. జోక్స్ కట్ చెయ్యటం ఒకటేమిటి అంతా చాలా సరదాగా గడిచింది.

తలంబ్రాలపుడు మేము చేసిన గొడవ యింతా. అంతా కాదు. పెద్దవాళ్ళు కూడా సరదాగా కబుర్లు చెప్పుకుంటూ. మమ్మల్ని చూడనట్లే వూరుకున్నారు.

తలంబ్రాల తరువాత హుషారు కలిగించేది నాగవల్లి. ఆ టైమ్‌కి చిన్నా. పెద్దా అంతా అక్కడే చేరారు.

మంత్రాలు చదివే శాస్త్రిలుగారు ఇరువైపుల వారికీ యింటి పురోహితుడు.

మా కందరికి బాగా తెలిసినవాడు.

నల్లపూసలకి పూజ చేయించాడు. ఇ బిందెలో ఉంగరం తీస్తారని చిన్నకా అందరం దగ్గరికి చేరాం. నల్లపూసలు దా మెడలో కట్టించాడు. పూజచేసిన పువ్వు మా పద్మ చేతిలో పెటాడు.

"తలో పెట్టు" అంటూ ముందు వంగాడు. మే మందరం తెల్లబోయాం.

మా పద్మ తేరుకుని "ఏమిటీ" అం గట్టిగా.

"తల్లో పెటవమ్మా తల్లీ" అన్నా యింకా స్త ముందుకి వంగి.

దానిదేమిపోయిందీ చక్కగా పిలక్కి గుచ్చింది పువ్వు.

గొల్లుమని నవ్వులతో హాలంతా దద్దరిల్లింది.

ఎందుకు నవ్వుతున్నారో అర్థంకాక తలెత్తాడు శాస్త్రులుగారు. తలతోపాటు పిలకా. పిలక్కి వున్న పువ్వు ఎగరటంతో హాల్లో వున్న వాళ్ళందరం నవ్వు ఆపుకోలేకపోయాం.

"నీ అసాధ్యం కూల. దాన్ని నీ తల్లో పువ్వు పెట్టమంటావేం" అన్నారు నాన్నగారు నవ్వు ఆపుకుంటూ. అప్పుడు చూసుకున్నాడు శాస్త్రిలుగారు—పిలకలో వున్న పువ్వును.

"భలేదానివమ్మా! 'పువ్వు తల్లో పెట్టు' అన్నాను. నీ జడలో పెట్టుకోమని. అపరాహ్ణం దాటింది. త్వరగా తంతు ముగిస్తే. భోజనాలు కానియ్యచ్చనని ముందున్న సామాను సర్దుతున్నాను. బిందె ఎక్కడ పెడదామని" ఏడ్వలేక నవ్వాడు శాస్త్రులు.

అప్పటినించీ పాపం మా ఇళ్ళకి ఎప్పుడు వచ్చినా. "ముక్కు పట్టుకో" అన్నప్పుడల్లా "నీ ముక్కు" అనీ.

"అబ్బాయ్ అక్షింతలు మీ ఆవిడనెత్తిన వెయ్యి". "అమ్మాయ్! ఈ పువ్వుని తల్లో పెట్టుకో" అనీ అంటుంటాడు.

మేము మాత్రం ఆయన కనపడ్డప్పుడల్లా "శాస్త్రులుగారూ! పువ్వు తల్లో పెట్టమంటారా" అని యిప్పటికీ ఏడిపిస్తుంటాం. ●



## గాథావళి

### పౌర్ణమి రోజు రాత్రి

ఒక పౌర్ణమినాటి రాత్రి చలంగారు. మొక్కపాటి రామ్మూర్తి. నాగయ్య— ఇంకా కొంతమంది మిత్రులు కలిసి కొవ్వూరునుంచి చిన్న పడవలో గోదావరిలో పాటలు పాడుకుంటూ రైల్వే బ్రిడ్జి క్రిందనుంచి రాజమండ్రి చేరుకోవాలని ప్లాన్ చేశారు.

ఆ ప్లాన్ ప్రకారం కృష్ణశాస్త్రిగారిని రప్పించి. ఆ సంగతి చెప్పి— ఓ ప్రియురాలు ప్రియుణ్ణి కలుసుకునేందుకు వెన్నెల్లో బయలుదేరి వెళ్ళేప్పటి ఆమె భావాలు ఈశ్వర సమక్షానికి వెళ్ళే భక్తుని యాత్ర— Finite. Infiniteలో కలిసే క్షణం తాత్విక ధోరణిలో ఓ పాట రాయమన్నారు. ఆయన అప్పటికప్పుడు ఆశువుగా ఓ పాట రాశారు- అందమైన భావాలతో. భాషతో

పౌర్ణమిరోజు రాత్రి— వెన్నెల్లో ఇసుకతిన్నెలు దాటి- గలగలమని ప్రవహించే గోదావరీ నదీ గర్భంలో— ఏటి నీటి కెరటాలపై వెన్నెల వెలుగునీడల్లో చిన్న పడవలో మిత్రులందరూ కలిసి కృష్ణశాస్త్రిగారి పాట పాడుకుంటూ బయల్దేరారు— అవతలిగట్టున దేదీప్యమానంగా వెలిగిపోతున్న విద్యుద్దీపాల్ని చేరుకోడానికి.

ఆ దృశ్యం ఎంతో అందంగా. అద్భుతంగా. ఆశ్చర్యకరంగా. అపురూపంగా అనిపించి. ఆ తన్మయత్వంలో అప్పటికప్పుడు ఆశువుగా చలంగారు కూడా కొన్ని పాటలు కట్టారు-ముఖ్యం కృష్ణశాస్త్రిగారి పాట యిచ్చిన ఆవేశంతో. తర్వాత ఆ పాటలు "కన్నీరు" అనే పత్రికలో వొచ్చాయి. "నిజంగా ఆ క్షణాన ఈశ్వరునిలో ఐక్యమైనట్లే అనిపించింది" అని చెప్పి ఆ మధుర స్మృతుల్లో మునిగిపోయారు చలంగారు చాలా సేపు-ఒక రోజున.

— చిక్కాల కృష్ణారావు